

రామచంద్రాపూర్‌లో మంగళ హారతులతో సతీశ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు



కూరెల్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- సతీశ్‌కు బ్రహ్మరథం పట్టిన మహిళలు
- గులాబీ మయంగా గ్రామాలు

కోహెడ, నవంబర్ 6 : తెలంగాణలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వరికోలు, రామచంద్రాపూర్, వింజపల్లి, ఎర్రగుంట పల్లి, చెంచల్‌చెర్వుపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సతీశ్‌కు మహిళలు తిలకం దిద్దుతూ ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ అంతక ముందు ఈ ప్రాంతం ఇందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సాగు నీటి వసతులు లేక కరువుకు నిలయంగా ఉండేదన్నారు. తెలంగాణ సాధించుకున్నాక తొమ్మిదేండ్లలో గణనీయమైన ప్రగతిని సాధించామన్నారు. మోయతుమ్మెద, ఎల్లమ్మ వాగులో చెక్‌డ్యామ్‌లు నిర్మించి నీటిని నిలుపుకున్నామన్నారు. తోటపల్లి రిజర్వాయర్ నుంచి చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు సాగునీటిని అందించామన్నారు. శనిగరం, సింగరాయ ప్రాజెక్ట్‌లను మరమ్మతులు చేసి రైతులకు సాగునీరందిస్తున్నామన్నారు. ఎల్కతుర్తి, సైదాపూర్ మండలాలలకు సాగు నీరు అందించి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశామన్నారు. గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టులను పూర్తి చేసి త్వరలో రైతులు సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, జిల్లా నాయకులు పేర్యాల రవీందర్‌రావు, కొక్కుల సురేశ్, నాగరాజు మధుసూదన్‌రావు, ఇప్పరపల్లి కృష్ణమూర్తి, తిప్పారపు శ్రీకాంత్, పొన్నాల లక్ష్మణ్, నాయకులు పాము శ్రీకాంత్, జాలిగాం శంకర్, తిప్పారపు నాగరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త ఒక కథానాయకుడు కావాలి

- బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య



సైదాపూర్ : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య

సైదాపూర్, నవంబర్6: రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని వెన్కేపల్లిలో గ్రామ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్‌రెడ్డి, ప్యాక్స్‌డైరెక్టర్ మునిపాల రవీందర్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మునిపాల శ్రీనివాస్, వార్డు సభ్యులు గడ్డం శేఖర్, దుంపేటి ఆంజనేయులు, నాయకులు కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, కచ్చు రవీందర్, పరుకాల నారాయణ, కనుకుంట్ల రాజు, కలువల శ్రీనివాస్, వంగ రజనీకాంత్, ఆలేటి శ్రీనివాస్, అనిల్, మొగిలి, కచ్చు కుమార్, భిక్షపతి, సదానందం, నరేశ్, రమణాచారితో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



వెన్నంపల్లిలో ప్రచారం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్ అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

సైదాపూర్, నవంబర్ 6: మండలంలోని వెన్కేపల్లి, దుద్దనపల్లి, ఆరెపల్లి, వెన్నంపల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, హుస్నాబాద్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను తెలిపారు. దుద్దనపల్లిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వెన్నంపల్లిలో సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్ అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, వెన్కేపల్లిలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్వాయిపేటలో సర్పంచ్ ఏనుగుల ఐలయ్య, రాములపల్లిలో సర్పంచ్ కందుల విజయానారాయణరెడ్డి, అమ్మనగుర్తిలో ఎస్సీవిభాగం మండలాధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్, మాజీ సర్పంచ్ సర్జన ఎల్లయ్య, ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు మొలుగూరి చిరంజీవి, కొత్త మధుసూదన్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు మునిపాల రవీందర్, మొలుగూరి సంపత్, నాయకులు పైడిపల్లి అరవింద్‌కుమార్, మునిపాల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పోలు ప్రవీణ్, ములుగు సంపత్, ఠాగూర్ అమృత్‌సింగ్, మాదం స్వామి, ఎర్రం నారాయణరెడ్డి, బావండ్ల రాములు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి

- అభివృద్ధిని చూసి ఓటు వేయాలి
- ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు



చిగురుమామిడి : ఇందుర్తిలో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 6: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు ఓటు వేయాలని ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత ఓటర్లను కోరారు. సోమవారం మండలంలోని చిగురుమామిడి, ఉల్లంపల్లి, ఇందుర్తి, రామంచ, బొమ్మనపల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా జరుగని అభివృద్ధిని కేవలం పదేండ్లలో చేసి చూపించారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, మండల నాయకులు రామోజు కృష్ణమాచారి, కొత్త కైలాసం, కల్వల రాజేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సిరాజ్, ఆకవరం శివప్రసాద్, రావుల వెంకటయ్య, కత్తుల రమేశ్, గిట్ల తిరుపతిరెడ్డి, సర్పంచ్ చెప్యాల మమత, నాయకులు తోట సతీశ్, అందె పోచయ్య, గొల్లపల్లి అరుణ, సర్వర్ పాషా, బెజ్జంకి అంజయ్య, ముక్కెర పద్మ, కంది రాజశేఖర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్, ఆకుల మొగిలి, కంది శ్రీలత, చింతపూల శ్యామల, కుట్ల చంద్రయ్య, చింతపూల ఆంజనేయులు, కత్తి స్వామి, అందె రాజమల్లయ్య, జంపయ్య, మోహన్ ఉన్నారు.

## కరీంనగర్‌లో చెల్లని రూపాయి హుస్నాబాద్‌లో చెల్లుతుందా..?

- హుస్నాబాద్ ప్రజలను మోసం చేసేందుకు వచ్చిన పొన్నం ప్రభాకర్
- ఎవరెన్ని కుట్రలు చేసినా సతీశ్‌కుమార్‌కు హ్యాట్రిక్ ఖాయం
- హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుధీర్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 6 : కరీంనగర్‌లో చెల్లని రూపాయి హుస్నాబాద్‌లో ఎలా చెల్లుతుందని, బీసీలను ఉద్ధరిస్తానని నమ్మబలుకుతున్న పొన్నం ప్రభాకర్‌కు కరీంనగర్‌లో బీసీలే లేకుండాపోయారా అని హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ ప్రశ్నించారు. హుస్నాబాద్ ప్రజలను మోసం చేయడంతోపాటు అయోమయానికి గురిచేసేందుకే పొన్నం ఇక్కడికి వచ్చి కొత్తపాట పాడుతున్నారని విమర్శించారు. సోమవారం హుస్నాబాద్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌పై అబద్ధపు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణ ఉద్యమం పొన్నం ఒక్కడే నడిపించినట్లుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలకు ఉద్యోగంతోపాటు రూ.10లక్షల ఆర్థిక సాయం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఇటీవల హుస్నాబాద్‌కు వచ్చిన ప్రొఫెసర్ కోదండరామ్ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. సంక్షేమ పాలనేదో రాక్షస పాలనేదో తెలియని స్థితిలో ఉన్నాడని ఎద్దేవా చేశారు. జేఏసీ నాయకులుగా చెప్పుకుంటున్న కోదండరామ్, లక్ష్మారెడ్డి, పాపిరెడ్డి లాంటి వాళ్లు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకమని, వాళ్ల మాటలు ఎవరూ నమ్మరన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ ఖాయమన్నారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను ఇంటికి పంపడం డబుల్ ఖాయమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఎన్‌ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బండి రమణారెడ్డి, నవాబ్‌పాషా, గంగాధరి రాజయ్య, కత్తుల శంకర్, ఏల్పుగొండ రవీందర్, కనకయ్య, వెంకటేశం పాల్గొన్నారు.